కర్నూలు | నంద్యాల
వార్త
20 జనవరి, 2025 సోమవారం పేజీలు 4

# సూగూరు 20 కుటుంబాలు.. టిడిపిలో చేరిక..

- కండువాలు కప్పి ఆహ్వానించిన టిడిపి ఇంచార్జ్ - పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలకు హామీ



**మాధవరం(మంత్రాలయం), జనవరి 19,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఆదివారం టిడిపి పార్టీలో చేరారు. టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి సమక్షంలో వీరు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. గ్రామానికి చెందిన అడివప్ప. రవికుమార్, రజాక్, గొల్లరఘు, వలిసాబ్, హనుమంతు, వీరనాగుడు, వలి, భీమేష్ తదితర కుటుంబాలు టిడిపిలో చేరారు. వీరికి రాఘవేంద్ర రెడ్డి టిడిపి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. సిఎం చంద్రబాబునాయుడు చేస్తున్న రాష్ట్ర అభివృద్ధికి ఆకరి ్షతులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. టిడిపి పార్టీ మీకు అన్నివిధాలా అండగా ఉంటుందని రాఘవేంద్రరెడ్డి కార్యకర్తలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘునాథ్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, సూగూరు నాయకులు ఇశ్రాయేలు, నాగరాజు, రామకృష్ణ, ఎస్ఎంసి ఛైర్మెన్ చిన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలి

**ఆదోని, జనవరి 19, ప్రభాతవార్త :**
పరిసరాల పరిశుభ్రతను ప్రతిఒక్కరు తప్పనిసరిగా పాటించాలని టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కపటి గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు మనం పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యం బాగుంటుందన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు ఆరోగ్యం బాగుండాలంటే మన పరిసరాలు అన్నీ కూడా పరిశుభ్రంగా ఉండాలనే నినాదంతో మన ఇల్లు మన వార్డు మన ఊరు మన నియోజకవర్గం మన రాష్ట్రం మన దేశం ఇలా మన ఇంటి నుంచి స్టార్ట్ చేస్తే మన దేశం వరకు మనం పరిశుభ్రంగా ఉంచుకోవచ్చన్నారు. ఈ నినాదంతోనే నావంతుగా గుడిసె కృష్ణమ్మ యూత్ ఆద్వర్యంలో టీం మెంబర్స్ అందరు కలిసి స్వచ్ఛ భారత్ సేవ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు సర్పంచ్, మాజీ ఎంపిటిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి మురళీ, మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ కపటి మాధవ్, సర్పంచ్ కీర్తి, ప్రశాంత్, ఓంకార్, మహదేవ, నాగనాథనహళ్లి రవి, రాజశేఖర్, చిరంజీవి, మండిగిరి బాబురావు, దేవేంద్ర, రామకృష్ణ, ముని, వెంకటేష్, పెద్దతుంబళం శ్రీనివాస్, బైచిగేరి రాజు, కాసీం, అశోక్, శేఖర్, అంజి, రామాంజి, జగదీష్, తుకారాం, ఈరన్న, రామదాస్, రాజేంద్ర, రాజేష్, పాండు, బసప్ప తదితరులు పాల్గొన్నారు.



# పల్లెకు.. తాళం..!

- కుదేలవుతున్న వ్యవసాయం..ఆదుకోలేని ఉపాధి హామీ..
- రైతులు, కూలీల వలస బాట..
- ఒకే రోజే 2 వేల మంది బతుకుతెరువుకు ప్రయాణం..





"వర్షాలు పడక.. రక్షక తడులు అందక.. సాగుచేసిన పంటలన్నీ నిలువునా ఎండిపోయాయి.. కూలీలకు వ్యవసాయ పనులు తగ్గడంతో పాటు ఉపాధి హామీ పనులు ఆదుకోలేక పోయాయి.. పంట పెట్టుబడులు కోల్పోయి రైతులు, పనులు కరువై కూలీలకు ఆర్థిక ఇబ్బందులు మొదలయ్యాయి.. పస్తులతో కాలం వెళ్లదీయలేక కూలీలతో పాటు రైతులు సైతం వలసబాట పట్టడంతో పల్లెలకు తాళం పడింది.. గ్రామాలు నిర్మాన్యూషంగా మారాయి.."

**కోసిగి, జనవరి 19, ప్రభాతవార్త :**
జిల్లాలోనే అక్షరాస్యతలో అతి తక్కువ నమోదైన కోసిగి మండలంలో వలసలు ప్రారంభమయ్యాయి..ఇక్కడ కరువు కరాళ నృత్యం చేస్తోంది.. మండల వ్యాప్తంగా వేలాది ఎకరాల్లో సాగు చేసిన వేరుశనగ, కంది, పత్తి పంటలు రైతులను ఈ ఏడాది కోలుకోలేని దెబ్బ తీసింది.. మునుపెన్నడు లేని రీతిలో ఎకరాకు కేవలం రెండు బస్తాల దిగుబడి రావడంతో చెట్టు నుండి కాయను విడిపించి కుప్ప చేసేందుకు అయ్యే ఖర్చును భరించలేక పశువుల మేతగా పెట్టేస్తున్నారు. చిరు దాన్యాల సాగు సైతం వందల ఎకరాల్లో దెబ్బ తీసింది..ఈ పరిస్థితుల్లో చేసేది లేక గ్రామాలకు గ్రామాలు వలస బాట పట్టాయి.. ఒకే రోజే వివిధ వాహనాల్లో సుమారు 2వేల మంది వలస బాట పట్టా ్టరు..ఏ ఒక్కరిని కదిలించినా కన్నీళ్లు తప్పా నోటా మాటా రావడం లేదు..

**పేరుకే ఉపాధి హామీ:**
కోసిగి మండలంలో 17 పంచాయితీలకు గానూ 28 గ్రామాలున్నాయి.. ఇందులో సుమారు 14వేల జాబ్‌కార్డులున్నాయి.. అలాగే 787 శ్రమ శక్తి సంఘాలు, 300 తాత్కాలిక సంఘాలు ఏర్పాటు చేసారు. గత ఏడాది నుంచి 2 వేలకు మించి పనులు కల్పించలేన్నట్లు తెలుస్తోంది..అయితే ఏడాది నుంచి ఫారం పాండ్ పనులు మినహా మిగిలిన పనులు కల్పించకపోవడంతో కూలీలు వలసపోతున్నారు. పేరుకే ఉపాధి హామీ కానీ ఏ మాత్రం ఉపయోగం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల నుండి ఒక్కరికి కూడా మండలంలో పనులు కల్పించలేదని కూలీలు ఆరోపిస్తున్నారు. ఆ ఊరు..ఈ ఊరు అనేది కాకుండా మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి వలస వెళ్లిపోతున్నారు. దీంతో గ్రామాల్లో ఇళ్లకు తాళాలు వేసి అందరు కలసి వెళ్తున్నారు. దీంతో పల్లెలకు తాళాలు పడుతున్నాయి..



ఇప్పటికైనా అధికారులు స్పందించి వలసలు నివారించాల్సి అవసరం ఎంతైనా ఉంది..

**ఉపాధి పనులు కల్పించాలి:**
కరువుతో కూలీలు, రైతులు అల్లాడిపోతుంటే ఉపాధి పనులు ఎందుకు కల్పించలేదో అర్థం కావడం లేదు..పనులు లేక పిల్లా పాపలతో వలస బాట పట్టినా పాలకులకు, అధికారులకు ఏ మాత్రం కనికరమే లేదు..తక్షణం పనులు కల్పించకపోతే కూలీలతో కలసి ప్రభుత్వ కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టుతామని ప్రజా సంఘాలు హెచ్చరిస్తున్నాయి..

**ఉపాది పనులు కల్పించేందుకు సిద్దంగా ఉన్నాం: చంద్రశేఖర్ ఎపిఒ.**
కోసిగి కరువు మండలం కాదు..అయితే ఉపాధి హామీలో వంద రోజులు పనులు అయిపోయిన వారు వలసలు వెళ్తున్నట్లు తెలిసింది.. కానీ వంద రోజులు కాని వారికి ఉపాధి పనులు కల్పించేందుకు తాము సిద్దంగా ఉన్నాం..ప్రస్తుతం ఫారంపాండ్ పనులు చేస్తున్నాం.. గ్రామాల్లో పనుల కోసం ధరఖాస్తు చేసుకుంటే పనులు కల్పిస్తాం..కానీ ఎక్కవ కూలీ కావాలనే వారు మాత్రమే వలస వెళ్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం..

- ఒకరు మృతి
-మరొకరికి గాయాలు

**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త**
మండల కేంద్రమైన తుగ్గలిలోని విశ్వం డాబా సమీపాన ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. శనివారం రాత్రి సమయంలో తుగ్గలిలోని విశ్వం డాబా వద్ద ఏపి35ఎక్స్2669నంబరు గల లారీ, ఏపి12బికె4851నంబరు గల బైక్ రెండు వాహనాలు అక్కడికి రాగానే ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో బైక్‌పై వెళ్తున్న ముమ్మల కృష్ణ(35)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. గోవిందు అనే వ్యక్తి తలకు గాయాలయ్యాయన్నారు. మృతుడు అనంతపురం జిల్లా బెలుగుప్ప మండలం గంగవరం గ్రామానికి చెందిన ముమ్మల కృష్ణ, గోవిందులు ఇద్దరు అనంతపురం బైక్‌పై పెయింటింగ్ పనికి ఆదోనికి వెళుతుండగా మార్గమధ్యలో ఈ ప్రమాదం చోటు చేసుకుందన్నారు. ప్రమాదానికి గురై వారిని చికిత్స నిమిత్తం పత్తికొండకు తరలించి ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. మృతుడికి కొడుకు, కూతురు వున్నారన్నారు.





# చెరువులను మింగిన.. ఘనులు..!

- కన్నెత్తిచూడని సంబంధిత అధికారులు
- అక్రమణ భూమిలో పండ్లతోటల పెంపకం
- అందుకు సహకరించిన అధికారులు
- కట్టను తెంచి అక్రమణ భూమికి దారి ఏర్పాటు
- తెలిసినా తేలియదట్లు అధికారుల తీరు

పూర్వం రాజులు, గ్రామ పెద్దలు,గ్రామస్థులు వ్యవసాయ రైతులు వారి పశువులకు పంట పొలాలకు, త్రాగునీటికి ఏర్పాటుచేసేందుకు గ్రామాలకు సమీపాల్లో వందలాది ఎకరాల భూములను చదునుచేసి చెరువులా మార్చి దాని చుట్టు రాతికట్టను బలంగా వేసి నేటికి చెక్కుచెదరకుండా ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు గ్రామస్థులు వారి భూములకు మూగ జీవాలకు తాగునీటితో పాటు సాగునీరును పారించుకొని భూములను చదునుచేసి పంటలు పండించుకుంటున్నారు. అయితే నేడు కొందరు ధనవంతులైన భూ బకాసురులు ఏకంగా చెరువులపై కన్నెసి పదుల సంఖ్యల ఎకరాల భూమిని అక్రమించుకొని మట్టిని తీసి అక్రమించుకున్న భూమికి కట్టలుగా పోసి అది చాలదు అన్నట్లు చెరువు కట్టనే తెంచి వారు అక్రమించుకున్న పొలంలోకి రహదారిని ఏర్పాటు చేసుకున్న దుస్థితి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్లితే..

**రుద్రవరం, జనవరి 19, ప్రభాతవార్తః**
మండల కేంద్రం రుద్రవరానికి అతిసమీపంలో దాదాపు 200 ఎకరాల్లో రంగారెడ్డి చెరువు ఉంది. అక్రమణ బకాసురల దెబ్బకు నేడు దాదాపు 70 నుంచి 80 ఎకరాలు మాత్రమే చెరువులో నీరు నిల్వ చేరింది. మిగిలిన భూమా బకాసురుల చేతిలోకి వెళ్లిందని పలువురు ఆయ కట్టు రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమణ భూమిలో సంబంధిత అధికారుల అండదండలతో ఏకంగా పండ్లతోటల సాగును చేస్తున్నారు. అది చాలదన్నట్లు చెరువు కట్టను యంత్రాలతో నరికి అక్రమణ భూమికి రహదారిని ఏర్పాటు చేసుకున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. చెరువులోని భూమిని రాజకీయ, ధనబలం ఉన్నవారు అక్రమించుకోవ డంతో అధికారులు తెలిసినా ఊరుకున్నారా? ముడుపులు తీసుకొని అటువైపు కన్నెత్తిచూడలేదా అన్నవిమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏ అధికారి అటువైపు కన్నెత్తిచూడకపోవడంతో ఇదే నిజం అన్నట్లుగా రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స ్పందించి చెరువులను అక్రమించుకుంటున్న వారిపై అలాగే చెరువు కట్టలను తెంచి వారి అక్రమించుకుంటున్న భూమిలోకి రహదారులను ఏర్పాటుచేసుకున్న వారిపై చర్యలు తీసుకొని చెరువులను నమ్ముకొని పంటలు సాగుచేస్తున్న సామాన్య రైతులకు న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.





**వివరణ చెరువు కట్టను తెంచిన వారిపై చర్యలు** - ఎంఐ ఏఈ రఘురాంః రుద్రవరానికి సమీపంలో ఉన్న రంగారెడ్డి చెరువు కట్టను తెంచి వారి భూములకు రహదారిని ఏర్పాటు చేసుకున్న విషయంపై పరిశీలించి విచారించి కట్టను నరికిన వారిపై కేసులు నమోదు చేస్తాం.

# యాగంటిలో ప్రారంభమైన.. యాగంటి శివదీక్షలు

- దీక్ష స్వీకరించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి



**బనగానపల్లె, జనవరి19, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి శివదీక్ష మాలాధారణ మహోత్స వాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. నంద్యాల జిల్లా వైఎస్సా ర్‌సీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఉదయాన్నే దేవస్థానానికి వచ్చి శివదీక్ష స్వీకరించారు. ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదినాన్ని వ ుం న ్క రి ం చు కు ని మండలదీక్ష(41రోజులు) పాటించి మహాశివరాత్రికి దీక్ష విరమిస్తారు. స్వతహాగా శివభక్తి తత్వరాయణుడైన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1991వ సంవత్స రంలో తానే స్వయంగా యాగంటి శివమాల దీక్షను ప్రారంభించి అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది మాలాధారణ చేపట్టి గత 34ఏళ్లుగా ఈ దీక్ష పాటిస్తూ వస్తున్నారు. అదే క్రమంలో ఆదివారం ఉదయం సతీసమేతంగా యాగంటి క్షేత్రానికి వచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శివదీక్ష చేపట్టారు. ఆలయానికి విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ దంపతులకు ఆలయ సాంప్రదాయం ప్రకారం ఆలయ సిబ్బంది స్వాగతం పలికారు. గర్బాలయంలో స్వామివారికి పూజలు, మాలాధారణ అనంతరం వారికి ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణ లతో స్వామి వారి ఆశీస్సులతో తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాగంటి దేవస్థానం ఆలయ ఈవో బి.చంద్రుడు, శ్రీ ఉమామహేశ్వరస్వామి నిత్యాన్నదాన సత్రం ఉపాధ్యక్షులు దస్తగిరిరెడ్డి, కోశాధికారి వై.రామారెడ్డి, పాతపాడు బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ ప్రధాన పూజారి మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, దేవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, రాఘవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





# ధర్మకర్త ఎంపికపై పావులు కదుపుతున్న.. ఎంపీ వర్గం..!



ఎండోమెంట్ అధికారుల పాలనలో చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఆలనా , పాలన ఏ స్థాయికి దిగజారింది అంటే ప్రస్తుతం దేవాలయ ఆవరణ ఒక దిబ్బను తలపిస్తుంది. దాదాపు 8 సంవత్సరాలుగా ధర్మకర్త లేక, దేవాలయ సాంప్రదాయాలను పట్టించుకునే వారు లేక ప్రతి పనికి మాన్యం, ఆయకట్లు ఉన్న దేవాలయ దినస్థితిని పట్టించుకునే వారు కరువయ్యారు అన్నది నగ్నసత్యం. అధికారుల ఇన్చార్జిల పాలనలో దేవాలయ అభివృద్ధి దేవాలయ అభివృద్ధి ఎలా ఉంటుందో, ఈ దేవాలయం ఒక ఉదాహరణ.

**మిడుతూరు జనవరి 19 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మిడుతూరులో వెలిసిన చారిత్రాత్మక దేవాలయమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి కి దాదాపు 117 ఎకరాల మాన్యం ఉండగా లక్షల్లో కౌలు రూపంలో వసూలు అవుతుంది. కానీ దాదాపు 8 సంవత్స రాలుగా ధర్మకర్త లేక ఎండోమెంట్ అధికారులు చేతుల మీదుగా దేవాలయ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కానీ అధికారులకు పనులు ఎక్కువ, బాధ్యతలు తక్కువ కేవలం మాన్యం వేలం పాటలు, తిరుణాలకు ఆ మూడు రోజుల మినహా దేవాలయం గురించి పట్టించుకోవడం అరుదు. ఇప్పటికీ ఇదే పరిస్థితి కొనసాగడం వల్ల దేవాలయం ఆవరణలో గడ్డి మలచి, పాడుబడిన దేవాలయం గా మారింది. ప్రత్యేక పండుగ దినాలలో కూడా దేవాలయ ఆవరణ ప్రత్యేక అలంకరణలకు నోచుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఎన్నో సంవత్స రాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆశీస్సులతో ఎన్నో కుటుంబాలు బాగుపడ్డాయి. మిడుతూరుకు ఇలవేల్పు అయినా స్వామి అమ్మవార్ల దేవాలయ ఆలనా పాలనకు ప్రాధాన్యత ఇచ్చే ధర్మకర్త నియామకం ఎప్పుడు? గత కొన్ని సంవత్స రాలుగా ధర్మకర్త ఎంపిక ఊరిస్తూనే ఉంది. పార్టీలు మారుతున్న ధర్మకర్త నియామకం మాత్రం జరగడం లేదు. అయితే తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టాక నామినేటెడ్ పోస్టులపై ప్రత్యేక దృష్టి పెట్టింది. అందుకు అనుగుణంగా విడతల వారీగా పదవుల నియామకం మొదలుపెట్టింది. ఇప్పుడు మార్కెట్ యార్డ్, ధర్మకర్తల పోస్టులపై ఆశావహులు ఎదురుచూస్తున్నారు. అందులో భాగంగా నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డిల మద్దతుతో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయ ఛైర్మన్ గా భూమా కృష్ణమోహన్ రేస్ లో ఉన్నట్లు సమాచారం. అయితే అనూహ్యంగా ఎంపీ బైరెడ్డి శబరి వర్గం దేవాలయ ధర్మకర్త గా టిడిపి నాయకులు బన్నూరు చంద్రారెడ్డి కుమారుడు బన్నూరు రవికుమార్ రెడ్డి ని ఎంపికకు పావులు కదుపుతున్నట్లు తెలిసింది. దీంతో ఇప్పటివరకు చల్లగా ఉన్న వాతావరణం వేడెక్కినట్లు అయింది. ఎందుకంటే ఎంపీ వర్గం ఇప్పటికే ధర్మకర్త విషయాన్ని హై కమాండ్ దృష్టికి తీసుకెళుతున్నట్లు తెలిసింది. ఇదిలా ఉండగా బన్నూరు తులసమ్మ దేవాలయం ఛైర్మన్గా దాదాపు 12 సంవత్స రాలు అనుభవం ఉంది. ఈమె కుమారుడు బన్నూరు రవి. దీంతో ధర్మకర్త పదవికి ప్రత్యేకత సంతరించుకుంది. అంతేకాకుండా మాజీ ఎమ్మెల్యే సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి కూడా ఆ కుటుంబానికి ధర్మకర్త పదవి కట్ట పెట్టాలని నిర్ణయం తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇప్పటికే టిడిపిలో రెండు వర్గాలు నువ్వా నేనా డి అంటే డి అంటున్నాయి. మరి ధర్మకర్త విషయంలో ఎలాంటి నిర్ణయం వెలబడుతుందో వేచి చూద్దాం.

## లారీ బైక్ ఢీ.. వ్యక్తి మృతి

**బనగానపల్లె, జనవరి19, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేట గ్రామ సమీపంలో లారీ, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్లకు చెందిన దూదేకుల బాబు(54) ద్విచ క్ర వాహనం పై బనగానపల్లె నుండి కోవెలకుంట్లకు వెలుతుండగా కోవెలకుంట్ల నుండి బనగానపల్లెకు వస్తున్న లారీ ఇల్లూరుకొత్తపేట గ్రామ సమీపంలో ఢీకొనింది. ఈ ప్రమాదంలో దూదేకుల బాబు సంఘటన స్థలంలో మృతి చెందాడని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బాబు మృతదేహాన్ని బనగానపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కదిలిన వలస బండి.. పొట్టకూటికి సుగ్గిబాట..!

- కోతి కొండ నుంచి కదిలిన వలస కూలీలు



**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కోతికొండ గ్రామం నుండి వలస కూలీలు పొట్టకూటి కోసం సుగ్గిబాట పట్టారు. సొంత గ్రామంలో పనులు కరువై పండుముసలి వారి వద్ద తమ పిల్లలను వదిలి ఎంతో బాధతో బ్రతుకుతెరువు కోసం గుంటూరు, హైదరాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతా లకు పొట్ట చేత పట్టుకొని వలసకు వెళ్తున్నట్లు కూలీలు తెలిపారు. సొంత గ్రామంలో ఉంటే పనులు కరువై పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికారులు గమనించి గ్రామాలలో పనులు కల్పించి వలసలను నివారించాలని వలస కూలీలు చెబుతున్నారు.

## జంగమహేశ్వర సంక్షేమ సంఘ నూతన క్యాలెండర్ విడుదల

**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్తః** జంగమహేశ్వర సంక్షేమ సంఘం 2025 నూతన సంవత ్సర క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ అవరణ యందు ఉన్న శ్రీశ్రీశ్రీ ఓంకారేశ్వరస్వామి దేవాలయం కర్నూలు నందు అవిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో సంఘ పెద్దలు ఎం విశ్వనాథ శాస్త్రి న్యాయ సలహాదారు, గౌరవ అధ్యక్షులు ఎన్ గంగాధర శాస్త్రీ, అధ్యక్షుడు ఆర్ మల్లేశ్వరయ్య, కార్యదర్శి జె చంద్రశేర్, సహాధ్యక్షులు, క్యాలెండర్ రూపకర్త యుఎం రుద్రయ్య, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని క్యాలెండర్ అవిష్కరణను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు.



# గ్యాస్ సిలెండరుకు అధనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు



**నంద్యాల, జనవరి 19,ప్రభాతవార్తప్రతినిధి:** అంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ద్వీపము-2 పథకానికి గ్యాస్ అందించే డెలివరీ బాయ్‌లు అదిక డబ్బులు వసూలు చేస్తేచర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టరు విష్ణుచరణ్ చెప్పారు. ప్రభుత్వం ద్వీపము-2 కింద అర్హులైన మహిళలకు ద్వీపము 2 కింద ఉచిత సిలెండరుసరఫరా చేస్తుంది. దీని ఖర్చును ప్రభుత్వమే భరించి వారికి ఉచితంగా అందిస్తున్నదని చెప్పారు.వీటిని ఏడాదికి మూడు సిలెండర్లను ఫ్రీగా సరఫరా చేస్తుందని చెప్పారు. అయితే గ్యాస్ సిలెండర్లు సరఫరా చేస్తున్న ఏజెన్సీల్లో పని చేస్తున్న సిబ్బంది వీటి కోసం అదనముగా డబ్బులు వసూలు చేస్తున్నారని పిర్యాదులు అందాయని చెప్పారు. ముఖ్యంగా రెండవ అంతస్తు,మూడవ అంతసులో ఉన్న వారితో అతదికముగా వసూలకు పాల్పదు తున్నారని పిర్యాలు వచ్చాయని చెప్పారు. డబ్బులు ఇస్తే అ పార్టుమెంటు లోపలికి వచ్చి ఇస్తున్నారని ఇవ్వకపోతే కింద గేటు వద్దనే ఉంచి వెళ్లితున్నారని పిర్యాదులు చేస్తున్నారని చెప్పారు. ఈ పిర్యాదులు ఏకంగా ముఖ్యమంత్రి కార్యాలయానికి వస్తున్నాయని చెప్పారు.జిల్లాలోని యల్‌పిజి వినియోగదారు రవాణా కిలో మీటర్ల ప్రకారము 15కిలో మీటర్ల లోపు ఉన్న యల్‌పిజి వినియోగదారునికి యల్‌పిజి రిఫిల్ డెలివరీ సమయంలో ఎటువంటి అదనపు చార్జి ఇవ్వనవసరము లేదన్నారు. 15కిలో మీటర్ల పరిది దాటితే రిఫిల్‌కు రూ 30 అదనముగా చెల్లించాలని చెప్పారు. అలా కాకుండా అదనముగా వసూలు చేస్తే అ గ్యాస్ డీలరు, లేక జిల్లా పౌరసంబంధాల శాఖ అదికారికి పిర్యాదు చేయాలని చెప్పారు.ఇందులో ఏదైన సమస్య ఎత్తితే ట్రోల్ ఫ్రీ నెంబరు 1967 ద్వారా ఇంటి గ్రెడ్ కాల్ సెంటరు మరియు అయిల్ మార్కెటింగ్ కంపెనీ యొక్క టోల్ ఫ్రీ నెంబరు 1800 2333555నకు తెలియ చేయాలని సూచించారు. అలాగే ఫీల్డ్‌పంక్షనరీలు అనగా జిల్లాలోని అందరూ పౌరసరఫరాల డిప్యూటీ తహశీలుదారు మరియు అయిల్ మార్కెటింగ్ కంపెనీసేల్స్ అదికారులు అటువంటి సందర్భాలగురించి అవసరమైన చర్యలు తీసుకుంటారని మరియు భవిషత్తులో అలాంటి సందర్భాలు పునరావృతము కాకుండా మరియు వినియోగదారులకు యల్‌పిజిసిలెండరునే ఎటువంటి అటకంము లేకుండా పంపిణీ చేయాలని తెలిపారు. ఈ పథకములో ఎటువంటి అవక తవకలు జరిగినా యల్‌పిజి డిస్టిబ్యూటరు మరియు డెలివరీ బాయ్స్ ఇద ్దరిపై కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు యల్‌పిజి సిలెండరు డెలివరీ చేసే టప్పుడు డీలరు జారీ చేసిన కంప్యుటరైజ్ రశీదు ప్రకారము వినయోగదారుడు నుండి మొత్తంను స్వీకరించవలయునని చెప్పారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీడీపీ కార్యకర్తకు పరామర్శ

**– మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన మాజీ ఎంపీటీసీ**



**కౌతాళంరూరల్, జనవరి19, ప్రభాతవార్త;** కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో టీడీపీ కార్యకర్త తిప్పాలదొడ్డి అద్దాల ఈరన్న కుమారుడు అద్దాల రవి చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న టీడీపీ పార్టీ మాజీ ఎంపీటీసీ సాద్రి బసవ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

# హెల్మిట్ వాడి ప్రాణాలను కాపాడుకోండి



**కోవెలకుంట్ల, జనవరి 19,ప్రభాతవార్త:** వాహనందారులు హెల్మెట్ దరించి ప్రాణాలను కాపాడుకోవాలని సిఐ హనుమంతు నాయక్ యస్ఐ మల్లికార్జునరెడ్డి కోరారు. అదివారము సాయంత్రము నాగా బంది నిర్వహించి 21 వాహనాలను సీజ్ చేశారు ఈసందర్భముగా వారు మాట్లా్డుతు హెల్మెట్ ఉంటే మీరు సురక్షితముగా గమ్యానిక చేరుతారని చెప్పారు దురదష్టా వశాత్తు ప్రమాదము జరిగిన హెల్మెట్ ఉంటే ఎలాంటి ప్రాణాపసాయము జరుగుదని వారు చెప్పారు.

# అసాధారణ సంతానోత్పత్తి సంరక్షణ ఫెర్టీ9 ఫెర్టిలితోనే సాధ్యం



**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** అసాధారణ సంతానోత్పత్తి సంరక్షణ ఫెర్టీ9 ఫెర్టిలితోనే సాధ్యమని ఆ సంస్థ సెంటర్ మెడికల్ డైరెక్టర్ డా.జ్యోతి సి బుడి పేర్కొన్నారు. ఆదివారం కర్నూలులో అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఫెర్టిలిటి కేర్‌ను ఫెర్టి తెచ్చిందని ఫెర్టీ9 కర్నూలులోని ఐవిఎఫ్ కన్సల్టెంట్ డాక్టర్ సుశ్రుత తెలిపారు. ఈమేరకు వారు నూతన సెంటర్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు నగరంలో సంతాన ఉత్పత్తి సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా అవసరాలు తీరుస్తు కొత్త సదుపాయాలు తమ ఇంటికి చేరువలోనే అత్యాధునిక సాంకేతికతలు చికిత్స పొందేలా చేసు ్తదన్నారు. నైపుణ్యం కలిగిన సంతానోత్పత్తి నిపుణులు సలహాదారుల బృందం మద్దతుతో ఈకేంద్రం సంపూర్ణమైన వ్యక్తిగతీకరించిన సంరక్షణను అందిస్తుందన్నారు. మేం జంటలను ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లెలా చేయడం తల్లిదండ్రులుగా మారాలని వారి కలను సాకారం చేసుకునేందుకు ఉత్తమ అవకాశం అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని కుటుంబాలను ఆదుకునే మా మిషన్‌లో మరో మైలురాయిని కర్నూలు కే ంద్రం సూచిస్తుందని తెలిపారు. ప్రతిఒక్కరి మాతృత్వ ప్రయాణంలో విజయవంతం కావడానికి అవసరమైన మద్దతు అందిస్తున్న వారు స్పష్టం చేశారు.

# శ్రావ్య గీతాలు హిప్-హాప్‌తోనే సాధ్యం



**కర్నూలు విద్య, జనవరి 19, ప్రభాతవార్త:** శ్రావ్య గీతాలు హిప్-హాప్‌తోనే సాధ్యమని ప్రముఖ కళాకారులు అర్మాన్ మాలిక్, అమిత్ త్రివేది, నీతి మోహన్ లిఖీత గాంధీలు పేర్కొన్నారు. హిప్-హాఫ్ బిట్స్‌తో సమకాలీన బాలీవుడ్‌లో ప్రసిద్దిచెందిన శ్రావ్యమైన గీతాల మిశ్రమంగా వారు అభివర్ణించారు. ఇది రాయల్ స్ర్టాంగ్ బామ్ బాక్స్ తిరిగి పరిచయంచేస్నున్నట్లు సంస్థ చీఫ్ మార్కెటింగ్ అఫీసర్ కార్తీక్ మహీంద్రా, పేర్నాట్ రికార్డ్ ఇండియాలో లోబర్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఇలా అభివర్ణించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ప్రజలను ఐక్యం చేయడానికి మరింత స్వచ్ఛమైన మేజిక్‌యొక ్క లక్షణాలను సృష్టించడానికి మ్యాజిక్ యొక్క విశ్వజన నీయ బాషను ప్రత్యేకించి లైవ్ అనుభవాలు విశేషమైన శక్తిని కలిగి ఉందన్నారు. రాయల్ స్ర్టాంగ్ యువతకు మ్యాజికున్న తమ కీలకమైన అభివృద్ధి మూలస్థంభంగా సంబరం చేయడం కోసం కొనసాగిస్తుందని చెప్పారు. మూడో ఎడిషన్ విడుదల చేస్తున ్న సందర ్భంలో ఉత్తేజభరితమైన కొత్త సౌండ్ స్కోప్‌తో అనుభవాన్ని పెంచడానికి సిద్దంగా ఉందని దక్షిణాసియా సిఈఓ అజయ్ గుప్తా స్పష్టం చేశారు. లీవ్ ఇటు లార్డ్ సిద్ధాంతాన్ని రాము విస్తృతం చేస్తున్నామని స ్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి ఫెస్టివల్‌ను నాలుగు ప్రధాన యువ కేంద్రాలు హైదరాబాద్, ముంబాయి, గురుగ్రామ్, గౌహతిలో అధునిక పరస్పర ప్రతిచర్య అనుభవాలతో పాటు ప్రధానమైన సంగీత కార్యక్రమాలను ప్రదర్శిస్తుందన్నారు.

# బసరకోడు గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తాం



**ఆదోని,జనవరి 19,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బసరకోడు గ్రామంలో తాగునీటి సమస్య లేకుండ కృషి చేస్తామని జనసేన మండల అధ్యక్షులు యం తాహెర్‌వలి,మండల నాయకులు శాంతనవీన్,గ్రామ నాయకులు అంజి యాదవ్‌లు అన్నారు. ఆదివారం వారు గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉందని తాగునీటి సమస్య తలెత్తకుండ చూస్తామన్నారు. గ్రామంలో అన్ని వీధులకు తాగునీరు అందేవిధంగా గ్రామంలో ఉన్న మినీ ట్యాంకులకు తాగునీరు సరఫరా అయ్యేవిధంగా అధికారులతో మాట్లాడి పరిష్కరించేవిధంగా ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

# డ్రైవర్‌లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

**:-వాహనాల అనుమతులు తప్పకుండా ఉండాలి**
**:-మద్యం సేవించి వాహనం నడపడం నేరం**
**:-ఆదోని ఎంవిఐ ఆవేష్**



**మాధవరం(మంత్రాలయం),జనవరి 19,ప్రభాతవార్త:**రహదారులపై వివిధ రకాల వాహనాలు నడిపే డ్రైవర్‌లు ప్రభుత్వ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఆదోని ఎంవిఐ(మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్) ఆవేష్ అన్నారు.ఆదివారం మండల పరిధిలోని మాధవర ం గ్రామంలో పలు వాహనాలను తనిఖీ చేశారు.వాహనాల రికార్డులను పరిశీలించారు.డ్రైవర్‌ల డ్రైవింగ్ లైసెన్ ్స,ప్రయాణికుల కెపాసిటి,డ్రైవర్‌ల యూనిఫాం,మైనర్ వ్యక్తులుడ్రైవింగ్ చేయడం తదితర వివరాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవర్‌లు డ్రైవింగ్ చేసే సమయంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలన్నారు.కేవలం డ్రైవింగ్‌పైనే ఏకాగ్రత ఉండాలన్నారు.ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానం చేర్చాలన్నారు.డ్రైవింగ్ చేసేటప్పుడుమద్యం సేవించి డ్రైవింగ్ చేయడం,ఫోన్ మాట్లాడడం,పాటలు వినడం,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం,తదితర పనులను చేయకూడదన్నారు.అదేవిధంగా తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు.అతివేగంతో వాహనాలు పడవడం తమ ప్రాణాలకే ప్రమాదకరమన్నారు.ప్రభుత్వం ఈనెల 16వ తారీఖు నుండి ఫిబ్రవరి 15వ తారీఖు వరకు జాతీయ రహదారి భద్రతా మాసోత ్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.కావున వాహనాల డ్రైవర్‌లు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. లేనిపక్షంలో ప్రభుత్వం తరుపున కఠిన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

# అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షా గో బ్యాక్



**కొత్తపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:** పార్లమెంటు సాక్షిగా బాబా సాహేబ్ అంబేద్కర్‌ను అవమానించిన అమిత్‌షాను పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని సిపిఎం కొత్తపల్లె మండల కార్యదర్శి ఎన్ స్వాములు, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా నాయకులు పాతకోట భాస్కర్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా నాయకులు గూడెం బాల నాగన్నలు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపల్లె మండలంలో గాంధీ విగ్రహం ముందు అమిత్‌షాను బర్తరఫ్ చేసి అరెస్టు చేయాలని అమిత్‌షా విజయవాడ రాకను నిరసిస్తు అమిత్‌షా గో బా ్యక్ అంటూ సిపిఎం పార్టీ అధ ్వర్యంలో నిరసన తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంకు సంబంధించిన చర్చ జరుగుతున్న సమయంలో పార్లమెంటులో అంబేద్కర్‌ను అమిత్‌షా విమర్శిస్తు అన్నిసారు అంబేద్కర్ పేరును స్మరించే బదులు దేవుని పేరు స్మరిస్తే 7 సార్లు స్వర్గానికి వెళ్లి రావచ్చని చెప్పడం తగదన్నారు. అంబేద్కర్ పేరును చెప్పడానికి కూడ సహించలేని స్థితిలో బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్రమోడీ మౌనంగా ఉండడం అమిత్‌షాను వెనకేసుకురావడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు.మత విదే ్వషాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని, దేశ సమగ్రతకు సమైక్యతకు ఆటంకం కలిగించే విధానాన్ని ముందుకు తెస్తున్నారన్నారు. దేశ విదేశాల సమస్యలపై స్పందించే ప్రధాని నరేంద్ర మోడీ విధాన నిర్ణయాలు జరిగే పార్లమెంటులో వికృతచేష్టాలు జరిగితే స్పందించరా అని మండిపడ్డారు. కార్యక్రమంలో పాతకట వెంకటరమణ, అంకన్న, ప్రభుదాసు,మోక్షేశ్వరుడు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్‌లు భక్తులకు ఇబ్బంది కలిగించవద్దు



**మంత్రాలయం,జనవరి 19,ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో ఆటో డ్రైవర్‌లు శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులకు ఇబ్బందులు కలిగించవద్దని ఎస్ఐ మాల్య పరమేష్‌నాయక్ అన్నారు.ఆదివారం ఆయన మంత్రాలయంలోని ప్రధాన రహదారిపై అడ్డదిడ్డంగా ఆపిన ఆటోలను సిఐ రామాంజులు ఆదేశాల మేరకు పరిశీలించారు.ఆటో డ్రైవర్‌లను విచారించారు.మంత్రాలయం పుణ్యక్షేత్రానికి భక్తుల తాకిడి అధికంగా ఉంటుందని అందువలన ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపడం వలన ట్రాఫిక్ సమస్య అధికంగా ఉన్నట్లు తెలిపారు.అనంతరం ఆటో డ్రైవర్‌ల లైసెన్ ్సలను తనిఖీ చేశారు.ఆటోలకు జరిమానా విధించారు.కావున ప్రభుత్వ ఉన్నతాధికారులు మంత్రాలయంలోని ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ మార్గం చూపాలని కోరారు.

# పూడికతీత జరగక వేదన చెందుతున్న రైతులు



**ఉయ్యాలవాడ, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రూపనగుడి చెరువు పంట కాల్వలో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. 1150 మీటర్ల పొడవు ఉన్న ఈకాల్వ ద్వారా చెరువు పరిధిలో 120 ఎకరాలకు సాగునీరు అందాలి. కాల్వ పొడువునా జమ్ము, గడ్డి, పూడిక నిండిపోవడంతో చివరి ఆయకట్టు పొలాలకు సాగునీరు అందడం లేదు. విసుగుచెంది రైతులు ఏపీఓ రవిప్రకాష్ దృష్టికి వార్త దినపత్రిక సహాయంతో ఆయన దగ్గరకు వెళ్లగా ఆయన మంచి మనుసుతో ఉపాధి కూలీల సహాయంతో కలుపు మొక్కలు, పూడికతీస్తామని చెప్పారు.

# కబడ్డీ క్రీడలో రాణించాలి



**కరూ ్నలు హాస్పిటల్, జనవరి 19, ప్రభాతవార్త:** కబడ్డీ క్రీడలో రాణించాలని సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గోవిందు, కబడ్డీ క్రీడా సంఘం కోశాధికారి సురేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కర్నూలు డిఎస్ఏ అవుట్‌డోర్ స్టేడియం నందు కర్నూలు ఉమ్మడి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి శుభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్స్ స్త్రీ, పురుషుల కబడ్డీ జిల్లా జట్ల ఎంపిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోవిందు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు ఎల్లప్పుడు నిత్యసాధనలో క్రమశిక్షణతో మెలగాలని ఆయన తెలిపారు. కబడ్డీ క్రీడ అడడం వల్ల ధైర్య సహసాలు, మానసిక ధృడత్వం, క్రమశిక్షణ మెరుగుపడుతుందని తెలిపారు. కబడ్డీ జిల్లా కార్యదర్శి శుభాకర్ మాట్లాడుతూ ఈనెల 25, 26, 27 తేదీల్లో విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో ఎంపికైన క్రీడాకారులు రా ష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొ ్ంటారని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, మురళి, కృష్ణ, చిన్న సుంకన్న, నాగన్న, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# పూడిపోతున్న ఎత్తిపోతల కాలువ



**కొత్తపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలంలో సంగమేశ్వరం ఎత్తిపోతల పతకం కాలువపై నుంచి సుద్దరాళ్లు విరిగిపడడంతో కాల్వ పూడిపోతుంది. దీంతో రైతులు అందోళన చెందుతున్నారు. శ్రీశైల జలాశయం నీటి మట్టం 852 అడుగులకు ఉన్నా నీరందాలి కానీ కాల్వ పూడిపోవడంతో 856 అడుగులకే నీరు అందని పరిస్థితి ఏర్పడింది. కాలువలో పూడికతీసి సిమెంట్ లైనింగ్ చేయాలని రైతులు కోరుతున్నారు.

# అధార్ మరియు అపార్ వివరాలను నమోదు కొరకు సదవకాశం

**కర్నూలు అర్బన్, జనవరి 19, ప్రభాతవార్త:** 0 నుండి 6 సంవత ్సరాల లోపు వయసు గల పిల్లలకు అధార్ వివరాలు నమోదు చేసుకోవడానికి అంగన్‌వాడీ సెంటర్‌లలో ట్రైబల్ ఏరియాల్లో మరియు అనాధ ఆశ్రమంలో వారంలో నాలుగు రోజులు 21-01-2025 నుంచి 24-01-2025 వరకు, 27-01-2025 నుంచి 30-01-2025 వరకు జివిడబ్ల్యు వి అండ్ వివిఎస్ డబ్ల్యుఎస్ డిపార్టుమెంట్ డైరెక్టర్ వారు ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. వందశాతం అదార్ నమోదును పూర్తిచేయాడానికి పంచాయితీ సెక్రెటరీ గ్రేడ్-6 డిఎ మరియు ఇతర అధార్ అపరేటర్లను నియమించడం జరిగింది. విద్యాశాఖలో పెండింగ్‌లో ఉన్నటువంటి అపార్ లబ్దిదారులను వందశాతం కంప్లీట్ చేయడానికి కల్లూరు మండలంలో ఉన్నటువంటి రెండు అధార్ సెంటర్‌లకు ఎస్ పద్మావతి డిఎ (బస్తిపాడు), ఎం రాజశేఖర్ డిఎ (కొంగనపాడు)లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ అవకాశాన్ని 0 నుండి 6 సంవత ్సరాల పిల్లలు అధార్ వివరాలు నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైందని కర్నూలు జిల్లా కలెక్టరు అదేశానుసారం కల్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వారు తెలిపారు.

# సావిత్రిబాయి పూలే జాతీయ అవార్డు అందుకున్న గురురాజ పాఠశాల కో-ఆర్డినేటర్ షేక్ బేగం




**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణానికి చెందిన శ్రీ గురురాజ ఇంగ్లీషు మీడియం పాఠశాల కో-ఆర్డినేటర్ షేక్ బేగం జాతీయ ప్రతిభ అవార్డును దక్కించుకున్నారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ అర్గనైజేషన్ (ఎస్‌పిఎల్‌టిఓ)సంస్థ సావిత్రి బాయి పూలే జాతీయ అవార్డుకు షేక్ బేగంను ఎంపిక చేశారు. విజయవాడలోని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ అర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డా.పి నాగయ్య ఆధ్వర్యంలో షేక్ బేగంకు గుంటూరులోని ఏసి కళాశాల అసెంబ్లీ హాలులో అందజేశారు. ఈకార్యక్రమానికి గుంటూరు-కృష్ణా ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణ్‌రావు అధ్యక్షుడుగా పాల్గొనగా ఎఎన్‌యు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌మెంబర్ డా.వి కన్న మాస్టార్, అపుస్మా కోశాధికారి కాటూరి వెంకటేశ్వర్‌రావు, ఏపీఎస్పీఎస్సీ రాష్ట్ర కౌన్సిల్ కో-చైర్మన్ మేకల రవీంద్రబాబు అతిథులుగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా గుంటూరు ఏసి కళాశాల ప్రిన్సిపాల్ డా.కె మోజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి రాణి శ్రీ అమృత వర్షిణిలు పాల్గొన్నారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ 16 సంవత ్సరాలుగా విద్యార్థులకు ఉత్తమ బోధను షేక్ బేగం అందించారని తెలిపారు. గత 10 సంవత ్సరాలుగా శ్రీగురురాజ పాఠశాలలో కో-ఆర్డినేటర్‌గా విధులు నిర్వహిస్తు ఉత్తమ విద్యార్థులను తయారుచేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఉత్తమ బోధన అందించారన్నారు. జాతీయ అవార్డు అందుకున్న షేక్ బేగంను పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలిరెడ్డితో పాటు గురురాజ పాఠశాల ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందించారు.

# దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం

**– డాక్టర్ జి.రవికృష్ణ**



**నంద్యాల టెక్కె, 19 జనవరి, ప్రభాతవార్త:** నంద్యాలలో దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని దివ్యాంగుల గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ తెలిపారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం కార్యాలయంలో ఆదివారం 60మంది దివ్యాంగులకు నెలవారీ అవసరమైన మందులను నంద్యాల ఐఎంఏ వైద్యులు సహకారంతో పంపిణీ చేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు దీర్ఘకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో ఈకార్యక్రమం నిరంతరాయంగా కొనసాగిస్తామని ఆయన తెలిపారు. వైద్యులను దివ్యాంగుల సంక్షేమ సంఘం వైద్యులను శాలువా, జ్ఞాపికలతో సత్కరించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డా.భార్గవర్ధనరెడ్డి, తారకేశ్వరరెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు, సంఘం సమన్వయకర్త ఎంపీవీ.రమణయ్య, కార్యదర్శి మధు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ఆవిష్కరణ



**హొళగుంద,జనవరి 19,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందతో పాటు కోగిలతోట గ్రామంలో కాగినేలే మహ సంస్థ నా కనక గురు పీఠాధిపతి పరమపూజ్య జగద్గురు శ్రీ నిరంజనందపురి స్వామి వారి 2025 క్యాలెండర్ కెఎం సిద్దు స్వామి వారి సేవకులు,కురువ కుల పెద్దలు ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాదాసి-మాదారి కురువ సంఘం ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మల్లయ్య,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ భర్త ఎల్లప్ప,బావ శేషప్ప,లింగప్ప,హొళగుంద మండల మాదాసి-మాదారి కురువ సంఘం అధ్యక్షులు పంపాపతి,సంఘం సలహాదారుడు గాదిలింగ,కర్లింగ,నాగప్ప,వీరేష్,తరుణ్,మార్చేడి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రకృతి వరించిన నాగజెముడు పండ్ల వ్యాపారంతో శిరుల వర్షం

**అడవి ప్రాంతానికి నివాసం ఉంటున్న గ్రామీణ ప్రజలు వ్యాపారం**
**ఆదివారం పట్టణంలో నాగజముడు పండ్లను కొనుగొలు**
**చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోని రుచిగ తిన్న ప్రజలు**
**ఒకపండు ధర రూ.10 నుంచి రూ.20వరకు మార్కెట్‌లో విక్రయాలు**
**కాసుల వర్షం కురిపిస్తున్న నాగజెముడు పండ్లు**





**ఆత్మకూరు, జనవరి19, ప్రభాతవార్త:** చేయిపెడితే ముళ్లు కుచ్చుకోక తప్పదు చిన్నప్పుడు పంట పొలాలు, అడవి ప్రాంతాలలో అధికంగా ఈ పండ్లను తినే ఉంటారు. రోజులు మారే కొద్ది ప్రకృతి వరించి సహజంగా పండిన పంటలు నేటికి అంతరించి పోతునే ఉన్నాయి. అయితే శాస్త్రవేతలు కొన్ని పండ్లను సంప్రదాయంగా కొనసాగిస్తూ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునే విదంగా అలాగే నిలిచిపోయాయి. ఈ తరం ప్రజలకు కొందరికి తెలిసి ఉండవచ్చు. మరికొందరికి తెలిసి ఉండకపోవచ్చు అధిక పోషక విలువలు ఉన్నాయంటూ ఆరోగ్య జాగ్రత్తల కోసం నానా ఇబ్బందులు పడుతూ కల్తి ఆహారం తీసుకోని అనేక జబ్బులతో బాదపడుతున్న ప్రజలకు ప్రకృతి వరించిన పండ్లను మార్కెట్‌లో ఒక్కసారిగా ప్రజలు చూడడంతో వెంటనే వాటిని తినాలా అనిపించే విదంగా రుచులు చూస్తున్న ఈరోజులో నల్లమల అటవీ ప్రాంతంలోని కొత్తపల్లి మండలం సింగరాజుపల్లె గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి నాగజెముడు పండ్లను తీసుకోని జీవనోపాధిగా వ్యాపారం కొనసాగిస్తున్నాడు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రధాన హోటల్ దగ్గర ఈ పండ్లు దర్శనం ఇవ్వడంతో ప్రజలు ఒక పండును రూ.10 నుంచి రూ.20 వరకు కొనుగోలు చేసి తిన్నారు. ఒక్కప్పుడు ఈ పండ్లు అరుదైన పంట పొలాలోని కాల్వలో గట్లు వెంటా కనిపించేవి. బరక పొలాలలో ఇవి అధికంగా దర్శనం ఇస్తుంటాయి. చేయి పెడితే చేతికి అంతా ముళ్లతో ఉండే ఈ నాగజెముడు పండు తిన్నాలంటే అదృష్టం వరించాల్సిందే. ప్రస్తుతం ఈ పండ్లు ప్రతి సంవత్సరం 8నెలలకు ఒక్కసారి కాపుకాసే ఈ పండులో ఉన్న పోషకవిలువలను బిపి, షుగర్, ఉబసం, కాలేయం, రక్తహినత తదితర పోషక విలువలతో ఈ పండును ఆహారంగా బావించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ పండుతోనే శాస్త్రవేతలు అనేక పండ్లను మార్కెట్‌లో తీసుకోని రావడం జరిగింది. ప్రస్తుతం ఈ పండ్లకు పోటిగా మార్కెట్‌లో డ్రాగన్ ఫ్రూట్ పండ్లు విక్రయాలు జరుగుతున్న నేపథ్యంలో మరో సారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ అందరికి ప్రకృతి వడిలో పండిన ఎలాంటి మందు మాకు లేని పండ్లు రావడంతో పట్టణ ప్రజలు హర్శం వ్యక్తం చేశారు.

# అంబేద్కర్‌ను అవమానించేవిధంగా మాట్లాడిన అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి




**కర్నూలు హాస్పిటల్, జనవరి 19, ప్రభాతవార్త:** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతదేశ ప్రజలందరికి సమాన హక్కులు కల్పించిన డా.బాబా సాహేబ్ అంబేద్కర్‌ను పార్లమెంటు సాక్షిగా అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే అర్హత లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య విమర్శించారు. అమిత్‌షా ఆంధ్ర రాష్ట్ర పర్యటనను నిరసిస్తు గో బ్యాక్ అమిత్‌షా నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు కర్నూలు నగర సమితి అధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ప్లేకార్డ్స్ పట్టుకొని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి సిపిఐ నగర సహాయ కార్యదర్శి సి మహేష్ అధ్యక్షత వహించగా జిల్లా కార్యదర్శి గిడ్డయ్య మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్ దాని అనుబంధమైన బిజెపి పార్టీలు మొదటి నుండి భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తు భారత రాజ్యాంగంలో వారి చీకటి అజెండా అయిన మన ధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని ఉద్దేశంతో పార్లమెంటు సాక్షిగా ఉద్దేశ్యపూర్వకంగా బాబా సాహేబ్ అంబేద్కర్‌ను అవమానపరిచేవిధంగా మాట్లాడడం సిగ్గుచేటని అమిత్‌షా వ్యాఖ్యాలపై దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులు, దేశ ప్రజలు తీవ్ర అందోళన చేస్తున్నా ప్రధాని స్పందించకపోగా అమిత్‌షాకి సపోర్టుగా వ్యవహారించడం తగదన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు కె జగన్నాధంలు మాట్లాడుతూ అమిత్‌షా పార్లమెంటులో పదే పదే అంబేద్కర్ పేరు ఎందుకు జపిస్తారు దేవుని పేరు జపిస్తే పుణ్యం వస్తుందని చెప్పడం ఉద్దేశపూర్వకంగా అంబేద కర్‌ను అవమానపరచడమే అన్నారు. కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బీసన్న, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14న సామూహిక వివాహాలు

**:- పోస్టర్లను ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్**



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14న హొళగుందలో కులమతాలకు అతీతంగా సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు నాయకులు పంచకుండగ వెంకటేష్, కన్నారావులు తెలిపారు ఆదివారం హొళగుందలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు చలవాది పంపాపతిల చేతుల మీదుగా సామూహిక వివాహాల వాల్‌పోస్టర్లను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా సామూహిక వివాహాలు ఒక మంచి కార్యక్రమమని, ప్రస్తుత వివాహాలు పేద, మద్య తరగతి ప్రజలకు భారంగా మారాయని పెళ్లి చేయాలంటే అప్పు తప్పనిసరి అన్నట్లుగా పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఒక మంచి ఆలోచన విధానంతో పేద, మద్య తరగతి ప్రజలకు అండగా నిలిచేలా సామూహిక వివాహాల కార్యక్రమం నిర్వహణకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ పెద్దల దాతృత్వంతో నాయకుల వితరణనందిపుచ్చుకుని స్నేహితుల సహకారంతో ఒక మంచి కార్ యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు కార్యక్రమం నిర్వాహణకు ప్రతిఒక్కరి తోడ్పాటు సహకారం ఎంతో అవసరమన్నారు. ఈ సామూహిక కార్యక్రమంలో పెళ్లి చేసుకున్న వారు తమపైన ఆర్థిక భారం, అప్పులు లేకుండా జీవించేందుకు అవకాశం ఉందని, కావున ఈ మంచి కార్యక్రమానికి ప్రతిఒక్కరు తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, దళిత సమాఖ్య మండల అధ్యక్షుడు నల్ల మల్లేష్, నాయకులు దేవేంద్ర, రుతి, తప్పేట మల్లికార్జున, కొమ్ము సాయిభేష్, సినిమా మంగన్న, ముత్తయ్య, రంగప్ప, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మోడ్రన్ దోబీ ఘాట్‌ను ఏర్పాటు చేసేలా చర్యలు..



**:-కోసిగి దోబిఘాట్‌ను పరిశీలించిన రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్ పర్సన్ సావిత్రి..**

**కోసిగి, జనవరి 19, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా పాత పద్ధతిలోనే రజకులు దోబిఘాట ్లను ఉపయోగించుకుంటూ పలు అవస్తలు పడుతున్నారని, అందుకే ప్రతి చోట మోడ్రన్‌దోబిఘాట ్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్‌పర్స న్ సావిత్రి అన్నారు.. ఆదివారం ఆమె కోసిగిలోనిదోబిఘాట ్లను పరిశీలించారు..పాతపద్ధతిలోనే దోబిఘాట్లు ఉండడంతో ఆవేదన వ్యక్తం చేసారు.. అనంతరం మండల రజక సంఘం నాయకులుకోసిగిలోని రజకులతో ఆమె చర్చించారు.. అనంతరం రజక కార్పొరేషన్ చైర్‌పర్స న్ సావిత్రి మాట్లాడుతూ కోసిగిలో రజకులు సుమారు మూడువేల మంది వరకు ఉన్నారని, వీరిలో వెయ్యి మంది దాకా రజక వృత్తిని చేస్తున్నారని తెలిపారు.. అయితే వీరందరికి అవసరమైన దోబిఘాట్‌సక్రమంగా లేకపోవడం విచారకరమన్నారు.వీరు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని ఇక్కడికి వచ్చానన్నారు. ఈ దోబిఘాట్‌నుపరిశీలించిన తరువాత వారి ఇబ్బందులను గుర్తించినట్లు తెలిపారు. ముఖ్యంగా అనుకూలమైన పరిస్థితులు లేవు, నీరు లేదు, వెయ్యిమందికిఇలాంటి చిన్న దోబీఘాట్ సరిపోవడం లేదన్నారు..ఆర్థిక సమస్యలను అధికమించడం లేదు.. రజకుల్లో ఎంతో మంది ఉన్నత చదువులుచదువుతున్నారు.బిటెక్, ఎంటెక్, డీఎస్సీ రాసే వారు కూడా ఉన్నారు.మంచి అవగాహన ఉంది..వీరందరిని దృష్టిలో ఉంచుకుని దోబి పనిచేయడానికి ఎవరికి మొహమాటం లేదు.కాని ఇలాంటి వారికి మోడ్రన్ దోబీఘాట్లను ఏర్పాటు చేసి కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంజరుగుతుందన్నారు.. ముఖ ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈ దోబీఘాట్ ్లను శుభ్రంచేసుకుని అందరికి ఆదర్శంగా నిలుస్తామన్నారు..ఈ దోబీఘాట్‌ను అందమైన సుందరమైన దోబీఘాట్‌గా మార్చుకుంటామన్నారు.. రజకులందరుఐక్యంగా ఉంటూ వారి సమస్యలను పరిష్కారించేందుకు కృషి చేసేలా ముందుండి పనిచేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో రజక సంఘం మండల నాయకులు బసన్న, వేమారెడ్డి, ఈరన్న, విజయ్, శివ, బసవరాజు, మూర్తి, తదితరులు ఉన్నారు..

# మాలలు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధ్యం



**కోడుమూరు, జనవరి 19, ప్రభాతవార్త :** మాలలు ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధించుకుంటామని జిల్లా మాల మహనాడు ప్రధాన కార్యదర్శి మాల మునుస్వామి అన్నారు. ఆదివారం కోడుమూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 23వ తేదిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇక్కడకు వచ్చిన మాల మహనాడు సమితి సభ్యులంతా మాలల సంక్షేమంపై కలిసి కట్టుగా పోరాడుదామని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహనాడు పోరాట సమితి సభ్యులు ఒబులేషు, మద్దిలేటి, రామ్మోహన్ , సురేంద్ర, రంగస్వామి, గోపాల్, శ్రీనివాసులు, మౌలాలి, కళ్యాణ్, దుర్గా సింగరయ్య, రామాంజినేయులు, దాసు, కొప్పుల రాజు, కొప్పుల మద్దిలేటి, తిక్కన్నలు పాల్గొన్నారు.

# ఇచ్చిన పొజిషన్ పట్టాలకు కొలతలు వేసి నంబర్ రాళ్లు పాతాలి



**కర్నూలు హాస్పిటల్, జనవరి 19, ప్రభాతవార్త:** గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో లోతైన గుంతలు గూర్తి కొలతలు వేసి నంబర్ రాళ్ళను పాతాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రా ష్ట్ర నాయకులు పేరపోగు లక్ష్మన్న కోరారు. ఈసందర ్భంగా ఆయన తాంద్రపాడులో విలేఖరులతో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు నిర్ధిష్టమైన ప్రణాళికలు చేపట్టి ఇచ్చిన పొజిషన్‌పట్టాలకు అనుగుణంగా కొలతలు వేసి నంబర్‌రాళ్లు పాతాలని అనేక సంవత ్సరాలు ప్రజలు ఆర్జీలు ఆందోళనలు ధర్నాలు చేస్తున్నప్పటికి అధికారుల్లో చలనం లేకపోవడం బాధకరం అన్నారు. బి తాంద్రపాడు గ్రామ పరిధిలో సర్వే నం.277 నందు 1300లకు పైగా పేద ప్రజలకు పొజిషన్ పట్టాలు ఇచ్చిప్పటికి నేటికి కొలతలు వేయకపోవడం నంబర్‌రాళ్ళు పాతకపోవడం అధికారుల అలసత్వంపై నేడు ప్రజా సమస్యల పరిష్కారవేదికలో జిల్లా కలెక్టర్‌కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు

# సంఘపెద్దల సేవలు విలువైనవి



**బూదూరు(మంత్రాలయం), జనవరి 19, ప్రభాతవార్త:** నేటి క్రైస్తవ సమాజంలో సంఘపెద్దల సేవలు చాలా విలువైనవని ఎంబి(మెననైట్ బ్రదరన్) చర్చ్ సంఘ కాపరులు రెవ.దేవదానం, రెవ.ఎంఎస్ రావులు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని బూదూరు గ్రామంలో ఉన్న ఎంబిచర్చ్‌లో గతంలో సేవలు అందించిన సంఘపెద్దలను ఘనంగా సన్మానించారు.సెక్రటరీగా ఉన్న జీవ, యేసేపు, జైపాల్, రాజు, యేసు, బ్రిటిష్, బోయజు, ఇమ్మానుయేలు, విజయ్‌లను దుశ్శాలువా, పూలమాల వేసి సత్కరించారు. సంఘానికి వీరుచేసిన సేవలను కొనియాడారు.అనంతరం నూతన సంఘపెద్దలనుఎన్నుకున్నారు.నూతన సెక్రటరీగా కొండయ్య, ట్రెజరర్‌గా రాయప్ప, అబ్రహం, ఈరన్న, స్టీవెన్, సాలదుబ్బన్న, ఈరన్న, లారెన్ ్స, నాగరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.వీరురెండు సంవత ్సరాలపాటు సంఘపెద్దలుగా సేవలు అందిస్తారు.సంఘకాపరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి వీరిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు, యౌవనస్తులు, స్త్రీలు పాల్గొన్నారు.

# సినీనటుడు సాయికుమార్‌ను కలిసిన సినీ నిర్మాత తోక వెంకటేష్, చిత్ర బృందం



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త:** నూతన చిత్ర నిర్మాణానికై ప్రొడక్షన్ నెంబర్-1లో భాగంగా సినీ నిర్మాత తోక వెంకటేష్, డైరెక్టర్ అజయ్ సూర్య తదితరులు శనివారం సీనియర్ నటుడు డైలాగ్ కింగ్ సాయికుమార్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. సాయికుమార్ 50 వసంతాలు దిగ్విజయంగా సినీ ప్రయాణం పూర్తి చేసు కున్న శుభసందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సినీ నిర్మాత తోక వెంకటేష్, డైరెక్టర్ అజయ్ సూర్యలు మాట్లాడుతూ తమ నూతన సినిమాలో నటనకై డైలాగ్ కింగ్ సాయికుమార్‌ని సంప్రదించగా ఆయన సానుకూలంగా స్పందించడమే కాక సినిమా నిర్మాణం గురించి విలువైన సలహా, సూచనలు చేస్తూ సినిమా మెలకువలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి క్షుణ్ణంగా వివరించారన్నారు.

# అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆదోనిటౌన్, జనవరి19, ప్రభాతవార్త;** ఆదోని నియోజకవర్గంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుల కోసం అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సీడీపీఓ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 12 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇందులో హావన్నపేట సెంటర్ నం.1 (ఈడబ్ల్యూసీ), సుల్తానపురం (ఓసీ), పాండవగల్(బీసీ-ఏ), బోయగేరి అంగన్‌వాడీ సెంటర్-2(ఓసీ), పెద్దతుంబళం సెంటర్-3(ఈడబ్ల్యూసీ), మదిరె సెంట్‌నం.2(ఎస్టీ,) పెద్దహరివాణం సెంటర్ నం.8 (ఓసీ), సాదాపురం సెంటర్ నం.2 (ఓసీ), నిజాముద్దీన్ కాలనీ సెంట్‌నం.1(ఓసీ), హవన్నపేట సెంటర్ నం.-2 (ఓసీ)లో ఒక్కొక్కటి చొప్పున ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్బన్ అంగన్‌వాడీ కేంద్రంలో అభ్యర్థి తప్పనిసరిగా 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు అయితే తప్పనిసరిగా అభ్యర్థి 7వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. అంతకన్నా ఎక్కువ విద్యా అర్హత ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థినులు 01-07-2024 నాటికి 21 సంవత్సరాల వయస్సు నుంచి 35 సంవత్సరాల వయస్సులోపు వారై ఉండాలన్నారు. అభ్యర్థినులు తప్పనిసరిగా వివాహితులై ఉండాలని, స్థానిక నివాసితురాలై ఉండాలన్నారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థినుల్లో 21 సంవత్సరాల వయస్సు నిండిన వారు లేనిచో దిగు వయస్సు 18 సంవత్సరాలు నిండిన వారిని పరిగణలోకి తీసుకుంటామన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలను సంప్రదించాలని సూచించారు.

# ఎల్ఎల్‌సి మాజీ లస్కర్ బ్రహ్మయ్య మృతి



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హొళగుందలోని తుంగభద్ర దిగువ కాలువ లస్కర్‌గా గతంలో పనిచేసిన బ్రహ్మయ్య(63) అనారోగ్యంతో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొంతకాలంగా కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతిచెందినట్లు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న పలువురు ఎల్ఎల్‌సి అధికారులు, ఇరిగేషన్ ఏఈ ఈశ్వర్, డిఈ షఫీవుల్లా, మాజీ టిబి బోర్డు చైర్మన్ తప్పెట రామిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజాపంపన్నగౌడ్, సాగునీటి సంఘం డిస్ట్రిబ్యుటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్, టిడిపి మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, ఎమ్మెల్యే విరుపాక్షి సోదరుడు బూసేని వెంకటేష్, వైసిపి మండల కన్వీనర్ షఫీవుల్లా, హనుమప్ప, ఎస్‌కె గిరి, మర్రిస్వామి, వెంకటేష్, రామకృష్ణ, నాగప్పలు బ్రహ్మయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అంగన్‌వాడి కార్యకర్త, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని బొందిమడుగుల(ఓసి)అంగన్‌వాడి కార్యకర్త పోస్టునకు, అంగన్‌వాడి ఆయా పోస్టులు జొన్నగిరి దేశాయ్ తాండ(ఓసి), జొన్నగిరి-4(ఎస్‌సి), జిజి రాళ్ల(బిసి-బి), శభాష్‌పురం(ఓసి), బొల్లవానిపల్లె (ఓసి) లకు అర్హత కలిగిన స్త్రీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ లలిత, అంగన్‌వాడి సూపర్‌వైజర్ అంబిక ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన స్త్రీలు అంగన్‌వాడి కార్యకర్త పోస్టులకు 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, ఆయా పోస్టులకు 7వ తరగతి ఉత్తీర్ణతై ఉండాలన్నారు. 1-7-2024నాటికి 21సం॥ల నుండి 35సం॥ల వయసులోపు ఉండాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా వివాహితులై స్థానిక నివాసితురాలై ఉండాలన్నారు. నియామకాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని సూచించారు.

# భక్తులతో కిటకిటలాడిన దేవరగట్టు



**హొళగుంద, జనవరి 19, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి, మల్లికార్జున స్వామిలు అభిషేకం, బిల్వార్చన, బండారుఅర్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆకుపూజ, మహా మంగళారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు కుంకుమ, బండారు ప్రతి మెట్టుకు అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- చదువుకున్న పాఠశాలను ఎన్నటికీ మరువొద్దు
- పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థుల సంక్షేమానికి చేయూతనందిస్తాం
- పూర్వపు విద్యార్థులు



**గడివేముల, జనవరి19, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కార్యక్రమాన్ని 1983-88 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో కలిసిన విద్యార్థులందరూ వారివారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ గత స్మృతులను స్మరించుకుంటూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు రూ.30 వేలు విలువచేసే జ్యోతి ప్రజ్వలన దీపాన్ని బహూకరించారు. తర్వాత ఉపాధ్యాయులు సీతమ్మ, శివరామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ మధుసూదనగుప్త, సూర్యప్రకాష్‌రెడ్డి పాఠశాల హెచ్‌ఎంలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యారు ్థలు మాట్లాడుతూ తాము ఇక్కడ చదువుకుని ఉన్నతస్థాయిలో ఉన్నామని చెప్పారు. చదువుకున్న పాఠశాలను ఎన్నటికీ మరువరాదన్నారు. పాఠశాల అభివృద్ధికి, పేద విద్యార్థుల సంక్షేమానికి చేయూతనందిస్తామని తీర్మానం చేశారు.

# యాగంటి క్షేత్రాన్ని దర్శించుకున్న కమాలాపురం ఎమ్మెల్యే

**బనగానపల్లె, జనవరి19, ప్రభాతవార్త:**



కమ లాపురం ఎమ్మెల్యే పుట్టా కృష్ణ చైతన్యరెడ్డి సతీ సమేతంగా ఆదివారం బనగానపల్లె మండలంలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామ హేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి కుటుంబ సభ్యులు ఆలయం వద్దకు చేరుకోగానే ఆలయ ఈవో బి.చంద్రుడు, యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది ఆలయ మరా ్యదలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణ చైతన్యరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగంటి ఉపలాయాలను కూడా వారు దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే దంపతులను సత్కరించి స్వామివారిని జ్ఞాపికను అందించి తీర్థప్రసాదాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.చంద్రుడు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివబాష్యం సాగర్ ప్రాజెక్టుకు అభివృద్ధి కళ... టన్నెల్ అభివృద్ధికి ప్రణాళిక..!

**నల్లమల అటవీ ప్రాంతంలో నివాసం ఉంటున్న రైతన్నలకు రెండు కారుల పంటలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వ పాలకులు నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గంలోని కొట్టాలచెరువు సమీపంలో ముని మడుగు వాగుపై శివబాష్యం సాగర్ ప్రాజెక్టును నియమించారు. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపుగా 12వేలకు ఎకరాలకు సాగునీరు అందించాలనే ఆశయంతో అభివృద్ధి పనులను కొనసాగించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.**

- : 12 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చైర్మన్ నియామకం
- : 7 చెరువులకు సాగునీరు అందించడమే ఈ ప్రాజెక్టు లక్ష్యం
- : ఆత్మకూరు రైతన్నల ఆశయాలను నేరవేర్చే విదంగా ఎంఎల్ఏ బుడ్డా లక్ష్యం
- : రూ.500ల కోట్లకుపైగా టన్నల్ ద్వారా సాగునీరుకు అంచనాలు
- : ప్రతిపాదనలతో ప్రాజెక్టు అభివృద్ధికి శ్రీకారం చుడుతున్న ఎన్డిఏ ప్రభుత్వం

**ఆత్మకూరు, జనవరి19, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో జైకా నిధులతో దాదాపు రూ.22కోట్లకు పైగా అభివృద్ధి పనులు కొనసాగించాలనే ఆశయంతో ముందుకు వెళ్లేలేక పోయారు. ఎక్కడా వేసిన గొంగలి అక్కడే ఉంది అనే చందంగా చెప్పవచ్చు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి చొరవతో శివబాష్యం సాగర్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే లక్ష్య సాధనతో నీటి సంఘాల ఎన్నికలో ప్రాజెక్టు చైర్మన్‌ను మొదటి సారిగా పోచా మల్లికార్జునరెడ్డిని నియమించారు. దాదాపు 10 చెరువులకు ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించాలనే దిశగా ప్రాజెక్టు



రూపుదిద్దుకుంది. కేవలం వర్షాధారంతోనే ఈ ప్రాజెక్టు నిండే పరిస్థితి ఉంది. అయితే ప్రభుత్వాలు మారుతున్న నేపథ్యంలో ఎన్డిఏ ప్రభుత్వం రాకతో శివబాష్యం సాగర్ ప్రాజెక్టుకు అభివృద్ధి కళ... నేరవేరబోతుంది. కృష్ణ నది జలాలను ఈ ప్రాజెక్టుకు టనల్ ద్వారా మల్లిస్తే నిండుకుండలాగ ఈ ప్రాజెక్టు జళాలతో కలలాడుతునే ఉంటుంది. దీనిపై అభివృద్ధి చేయాలనే ఈ ప్రాజెక్టు ఆయాకట్టుకు ఇటివలే కాలంలో చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టిన పోచా మల్లికార్జునరెడ్డి ఇరిగేషన్ అధికారులతో ఓ సమావేశం నిర్వహించి పంట కాల్వలు మరమ్మత్తుల పనులు, ఇతర పనులను చేపట్టాలనే ఆశయం కోసం రూ.10కోట్లకు పైగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మరో సమాచారం.

**ఈ ప్రాజెక్టు అభివృద్ధి కోసం కృషి చేస్తా... చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి...**



ఆత్మకూరు మండల పరిధిలోని రైతులకు రెండు కారుల పంటలకు సాగునీరు అందించే విదంగా శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో శివబాష్యం సాగర్ ప్రాజెకు టు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి దాదాపు 12వేల ఎకరాలకు సాగునీరు అందించే విదంగా ఇరిగేషన్ అధికారులతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ప్రాజెక్టు చైర్మన్ పోచా మల్లికార్జునరెడ్డి తెలిపారు. త్వరలోనే నిధులు తీసుకోని వచ్చి డ్యామ్ భద్రత పంట కాల్వలు పిల్ల కాల్వలతో పాటు చెరువులను నింపుకునే దిశగా ప్రస్తుతానికి మరమ్మత్తుల పనులు చేపట్టేందుకు రూ.15 కోట్లకుపైగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలియజేశారు.

**దశాబ్దాల నుంచి ఎదురు చూస్తున్న రైతుల కలలను నిజం చేయడమే ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ఆశయం...**

దశాబ్దాల కాలం నుంచి రైతులకు రెండు కారులు పంటలకు పుష్కలంగా సాగునీరు అందిం చాలనే ఆశయంతో లిఫ్టుఇరిగేషన్ ద్వారా ఆత్మకూరు రైతుల కలలను నిజం చేస్తూ



అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తూన్న శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి, శివభాష ్యం సాగర్ ప్రాజెక్టుకు కృష్ణనది జలాలను టనల్ ద్వారా సాగునీరు అందించాలనే ఆశయంతో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్టుకు దాదాపు రూ.500ల కోట్లకు పైగా ఎన్డిఏ ప్రభుత్వం నిధులు కేటాయిస్తే దాదాపు రూ.12వేల ఎకరాల రైతులకు సాగునీరు అందించి రైతుల కలలను నిజం చేసే ప్రభుత్వం స్తిరస్థాయిగా నిలుస్తుంది. వర్షం ద్వారా నిండే ఈ ప్రాజెక్టుకు మరో అవకాశం టనల్ ద్వారా కృష్ణజలాలను నింపుకునే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. రైతన్నల ఆశయం కోసం నిరంతరం అభివృద్ధికి పాటుపడుతూ రైతులను రారాజుగా చూడాలనే ఆశయం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని పలువురు రైతులు కోరుతున్నారు.



## తిక్కారెడ్డిని కలిసిన సూగూరు టిడిపి నాయకులు



**మంత్రాలయం, జనవరి 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సూగూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఆదివారం టిడిపి జిల్లా అధ్యక్షులుపాలకుర్తి తిక్కారెడ్డిని కలిశారు. ఎమ్మిగనూరులోని తిక్కారెడ్డి నివాసంలో వీరు ప్రత్యేకంగా కలిసి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. గ్రామానికి చెందిన మాజీసర్పంచ్ ఈరన్న, గొర్రెలసంఘం మాజీ ఛైర్మెన్ నాగేంద్రప్ప, వీరారెడ్డి, సుజ్ఞానం, బసవరాజు, మహేష్, రమేష్ తదితర సుమారు 20మంది కలిసి తిక్కారెడ్డిని సత్కరించారు. టిడిపి పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వీరికి తిక్కారెడ్డి హామీ ఇచ్చారు.

## డ్రైవర్ నిర్లక్ష్యంతో బోల్తాపడ్డ లారీ

- నలుగురు భక్తులకు గాయాలు
- తపి ్పన ప్రాణాపాయం



**మాధవరం(మంత్రాలయం), జనవరి 19.ప్రభాతవార్త:** ఓ డ్రైవర్ నిర్లక్ష్యంతో లారీ బోల్తాపడ్డ సంఘటనలో నలుగురికి గాయాల య్యాయి. ప్రాణాపాయం తప్పడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఒలారీ మాధవరంలో ఉన్న మారుతి ఇస్పాట్ ఫ్యాక్టరీలో ముడిసరుకును తీసుకుని వెళ్ళడానికి వచ్చింది. లారీ ముడిసరుకును తీసుకుని వెళుతూ లారీ డ్రైవర్ లారీని మంత్రాలయం ప్రధాన రహదారిపై ఉంచి ఎక్కడికో వెళ్ళిపోయాడు. అదేసమయంలో ఎమ్మిగనూరు మండలం పార్లపల్లి గ్రామానికి చెందిన ఆటో మంత్రాలయం నుండి తుంగభద్ర రేల్వేస్టేషన్‌కు బెంగళూరు భక్తులతో బయలుదేరింది. ఆటోలారీ సమీపంలో వస్తుండగా లారీగేర్ పనిచేయకపోవడంతో లారీ వెనుకనుండి ఆటోను ఢీకొంది. అయితే ఆటో డ్రైవర్ చాకచక్యంగా లారీ ప్రమాదం నుండి ఆటోను తప్పించే ప్రయత్నం చేశాడు. అయినా లారీ ఆటోను ఢీకొనడంతో ఆటోలో ఉన్న నలుగురు శ్రీ రాఘవేంద్రస్వామి భక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. భక్తులకు ప్రాణాపాయం తప్పడంతో బతుకుజీవుడా అంటూ భక్తులు రైల్వేస్టేషన్‌కు వెళ్ళి బెంగళూరుకు వెళ్ళిపోయారు. మాధవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కబడ్డీ క్రీడలో రాణించాలి



: సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గోవిందు

**ఎమ్మిగనూరు జనవరి 19 ప్రభాతవార్త:** ఈరోజు స్థానిక కర్నూల్ డి ఎస్ ఏ అవుట్ డోర్ స్టేడియం నందు కర్నూల్ ఉమ్మడి జిల్లా కబడ్డీ ప్రధాన కార్యదర్శి శుభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీనియర్స్ స్త్రీ పురుషుల కబడ్డీ జిల్లా జట్లను ఎంపిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ కబడ్డీ క్రీడాకారుడు గోవిందు కబడ్డీ క్రీడా సంఘం కోశాధికారి సురేష్, సంయుక్త కార్యదర్శి అమర్, మురళి, శీలన్న, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు తర్వాత ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఎల్లప్పుడూ నిత్య సాధనలో క్రమశిక్షణతో మెలగాలని ఆయన తెలిపారు. కబడ్డీ క్రీడ ఆడడం వల్ల ధైర్యసహసాలు మానసిక దృఢత్వం క్రమశిక్షణ మెరుగుపడుతుందని తెలిపారు. అలాగే కబడ్డీ జిల్లా కార్యదర్శి శుభాకర్ మాట్లాడుతూ ఈనెల 25 26 27వ తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మురళి కృష్ణ ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం కర్నూలు జిల్లా అధ్యక్షులు కొండేపోగు చిన్న సుంకన్న నాగన్న నాగరాజు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగోటం జాతరలో అదృశ్యమై.. శవమై తేలి..



**కొత్తపల్లె, జనవరి 19, ప్రభాతవార్త:** కొత్తపల్లె మండలంలోని ఎదురుపాడు గ్రామానికి చెందిన ఒక మూగ యువకుడు తెలంగాణలోని సింగోటం జాతరలో రెండు రోజుల క్రితం అదృశ్యమయ్యారు. కుటుంబ సభ్యులు ఆ యువకుని అచూకి కోసం గాలింపు చేపట్టారు. సింగోటం ఆలయ సమీపంలో ఓ కుంటలో గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆది ఎదురుపాడు గ్రామానికి చెందిన బోయ శ్రీనివాసులు (35) యువకునిగా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్వచ్ఛతకై.. ఏకమవుదాం..!

- స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్‌లో భాగంగా మానవహారం ఏర్పాటు



**బనగానపల్లె, జనవరి19, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎంపిడివో బి.రమణ, తహసీల్దార్ నారాయణరెడ్డి, గ్రామ పంచాయతీ ఈవో సతీష్ కుమార్‌రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్య క్రమంలో భాగంగా వారు బనగానపల్లె పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం నుండి పెట్రోల్‌బంకు సర్కిల్ వరకు స్వచ్ఛ ఆం ధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా నినాదాలు చేసుకుంటూ సర్కిల్ వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడివో, తహసీల్దార్, ఈవో సతీష్ కుమార్‌రెడ్డిలు మాట్లాడుతూ పరిశుభ్రతతోనే ఆరోగ ్యం చేకూరుతుందన్నారు. గ్రామాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించుకుని పరిశుభ్రంగా ఉంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని అందరి భాగస్వామ్యం, సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఇళ్లను శుభ్రంగా ఉంచుకుని చెత్తను రోడ్ల పై వేయకుండా చెత్త బండిలో వేయాలని ఇంటిలోని తడి, పొడి చెత్తను వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని వారు గుర్తు చేశారు. అన్నం తినడానికి ముందు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని ప్రజలకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతిఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. వారి వారి కార్యాలయాల పరిధిలో చెత్త చెదారాన్ని, కంపచెట్లను తదితర వాటిని తొలగించుకుని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రజలకు మార్గదర్శకంగా ఉండేలా చూడాలని వారన్నారు. ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు కూడా వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అవగాహన కల్పించి పచ్చదనాన్ని పెంచేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఉద్యోగి పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజాత, విద్యుత్ ఏఈఈలు శ్రీనివాసులు, గర్జప్ప, ఐసీడీఎస్ సీడీపీవో ఉమామహేశ్వరమ్మ, ఏపీఎం అడ్డాకుల శ్రీనివాసులు, ఆర్ఐ రాఘవేంద్రరావు, వీఆర్వోలు, ఉపసర్పంచ్ బురానుద్దీన్, మండలస్థాయి, గ్రామస్థాయి అన్నిశాఖల అధికారులు, డ్వాక్రా మహిళలు, ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగుండ్లలో వైభవంగా ఉరుసు మహోత్సవం

- ఉరుసులో పాల్గొన్న పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్
- రూ.8లక్షలతో నిర్మించిన ముఖద్వారం ప్రారంభోత్సవం

**తుగ్గలి, జనవరి 19, ప్రభాతవార్త** మండల పరిధిలోని నల్లగుండ్ల గ్రామంలో వెలసిన హజరత్ సయ్యద్ మునీర్ భాష(మునిస్వామి)ఉరుసు మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ఉరుసు మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ పాల్గొని దర్గా వెళ్లి స్వామి వారికి ముస్లిం మత పెద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కును చెల్లించుకున్నారు. ముందుగా స్థానిక టిడిపి నాయకులు రవి, గిడ్డయ్య, కూసినేని శేఖర్‌తో పాటు మరింతమంది నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి డప్పుల మోత, యువత కేరింతల మధ్య వివిధ రకాల టపాసులను పేల్చుతూ ఊరేగింపుతో ఘనస్వాగతం పలికారు. అనంతరం గోర్ల గిడ్డయ్య కుమారుడు కూసినేని శేఖర్ తన సొంత ఖర్చులతో రూ.8లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ ముఖ ద్వారం ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఉరుసు సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూసుకున్నారు. అలాగే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉరుసు మహోత్సవం సందర్భంగా గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ తుగ్గలి ఎస్ఐ కృష్ణమూర్తి ఆద్వర్యంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు, ఉపాధ్యక్షుడు వెంకట్రాముడు



చౌదరి, మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, ఎద్దులదొడ్డి శ్రీనివాస్‌గౌడ్, మనోహర్ చౌదరి, బొందిమడుగుల ప్రతాప్ యాదవ్, రాంపల్లి మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, తెలుగు యువత మండల అధ్యక్షులు సత్యప్రకాష్, మహేష్‌గౌడ్‌లతో పాటు మరింతమంది టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిచెంతకు.. తప్పిపోయిన బాలుడు



**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 19 ప్రభాతవార్త:** తప్పిపోయిన బాలుడిని 24 గంటల వ్యవధిలో ఎమ్మిగనూరు పట్టణ పోలీసులు తల్లి చెంతకు చేర్చారు. సిఐ శ్రీనువాసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎమ్మిగనూరు పట్టణంలోని హనుమాన్ కాలనీకి చెందిన బోయ రామాంజి భార్య బోయ నాగవేణిలకు బోయ రామ్ చరణ్ (5సంవత్సరాల) బాబు ఉన్నాడు. ఈనెల 17వ తేదిన మధ్యాహ్నం 3గంటల నుండి కనిపించడం లేదని ఫిర్యాదు ఇవ్వగా ఎమ్మిగనూరు టౌన్ పోలీసు స్టేషన్ నందు క్రైం.నెంబర్.12-2025న మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు డిఎస్పీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, ఎమ్మిగనూరు టౌన్ యూపిఎస్ సిఐ, ఎస్ఐ మరియు సిబ్బంది అందరూ కలసి ఐదు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి కేసు దర్యాప్తు చేపట్టిఇ, మీడియా, పత్రికా పాత్రికేయులు, ప్రజలను భాగస్వాములను చేస్తూ, సిసి టివి దృశ్యాల ద్వారా సేకరించిన ఫోటోలను ఆధారంగా చేసుకొని ,సోషల్ మీడియా ను అనుసంధానంగా చేసుకొని కేసు నమోదైన 24 గంటలలోపే తప్పిపోయిన రామ్ చరణ్‌ను గుర్తించి క్షేమంగా తన తల్లి చెంతకు చేర్చారు. ఇందులో భాగస్వామ్యం అయి తోడ్పాటునందించిన మీడియా, పాత్రికేయ మిత్రులకు, ప్రజలకు, ఎమ్మిగనూరు టౌన్ సిఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందికి సబ్ డివిజన్ పోలీసు అధికారులందరికీ కర్నూలు జిల్లా ఎస్పీ ప్రత్యేక అభినందనలు తెలియచేశారు.

## నేడు నగరపాలకలో ప్రజా ఆర్జీల స్వీకరణ




**కర్నూలు మున్సిపల్, జనవరి 19, ప్రభాతవార్త:** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా వినతులు స్వీకరణ



**నంద్యాల, జనవరి 19, ప్రభాతవార్తప్రతినిధి** ఈ నెల 20వ తేదిన సోమవారము నంద్యాల కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలుల్లో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమ స్యల పరిస్కారానికి ప్రజల నుంచి అర్జిలు స్వీకరించే ప్రక్రియను పబ్లిక్ గ్రీవిన్సు రెడ్రెనల సిస్టం (పిజిఅర్‌యస్) ద్వారా చేపట్టన్నుట్లు కలెక్టరు చెప్పారు. ప్రజల నుంచి పిర్యాదులు స్వీకరించే పబ్లిమక్ గ్రీవిన్సు రెడ్రెన్సుల సిస్టం కార్యక్రమానికి ఈ నెల 20వ తేదిన 9.30నిమిషాలకు జిల్లా స్థాయి అదికారులు తప్పక హాజరు కావాలని అమె చెప్పారు. అలాగే ఈ కార్యక్రమయం డివిజన్, నియోజక వర్గ, మండల కేంద్రాలలో కూడా నిర్వహించడము జరుగుతుందని అమె చెప్పారు.



## బాలలకు అందని ఆధారం..!

- బాలల ఆధార్‌పై అంతులేని నిర్లక్ష్యం
- తల్లిదండ్రులకు కొరవడిన అవగాహన
- ఎక్కువశాతం పిల్లలకు బర్త్ సర్టిఫికెట్ లేని వైనం



**హోలహర్వి, జనవరి19, ప్రభాతవార్త;** ఆధార్ కార్డు అన్నింటికీ అత్యంత ఉపయోగకరమైన వనరు కావడంతో ఆధార్ కార్డుకు డిమాండ్ పెరిగింది. భారతదేశ పౌరునిగా గుర్తింపు కోసం తొలుత ఆధార్‌కార్డునే పరిశీలనకు తీసుకుంటున్నారు. ఇంతటి విలువైన ఆధార్ కార్డును బాలలకు అందజేయడంలో అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఆధార్‌ను ఐదేళ్ల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆశించిన స్థాయిలో ఆధార్‌కార్డు ప్రక్రియ కొనసాగడం లేదు. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయం లోపం తల్లిదండ్రులకు అవగాహన లేకపో వడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు, హోలహర్వి, ఆస్పరి, హోళగుంద, దేవనకొండ, చిప్పగిరి మండలాల్లో 300కు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలతో పాటు మూడేళ్ల నుంచి ఐదేళ్లలోపు పిల్లలందరికీ పౌష్టికాహారం అందజేస్తున్నారు. దీంతో చిన్నారులకు ఆధార్‌కార్డు అందజేసే బాధ్యతను ఐసీడీఎస్ అధికారులకే ప్రభుత్వం అప్పజెప్పింది. నియోజకవర్గంలో ఆరు నెలల్లోపు చిన్నారులకు 6045 మంది, ఏడు నెలల నుంచి 36 నెలల్లోపు చిన్నారులు 8500 మంది, 37 నుంచి 72 నెలల్లోపు చిన్నారులు 9350 మందికి ఆధార్ కార్డులు లేవు.

**- అవగాహన కల్పించడంలో విఫలం**

ఆధార్ ప్రాముఖ్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడంలో క్షేత్రస్థాయిలో అధికారుల వైఫల్యం కనిపిస్తుంది. దీంతో ఎక్కువశాతం తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధార్‌కార్డు పొందలేక పోతున్నారు. దీనికి తోడు బర్త్ సర్టిఫికెట్‌లు లేక పోవడం మరో సమస్యగా మారింది. ప్రస్తుతం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో ఆధార్ కార్డు నమోదు ప్రక్రియ జరుగుతోంది. మండలానికి ఒకే ఒక్క ఆధార్ నమోదు సెంటర్ కావడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఇబ్బ ందిగా మారింది. ఆయా గ్రామాల్లో సచివాలయంలోనే ఆధార్‌నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**- ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి, బాలమణి, సీడీపీఓ, ఆలూరు**

నియోజకవర్గంలో జరుగుతున్న ఆధార్‌కార్డు నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాం. అంగన్‌వాడీ పరిధిలో ఉండే పిల్లల త్లిదండ్రులకు తమ పిల్లలకు ఆధార్‌నమోదు చేయించాలని అవగాహన కల్పిస్తున్నాం. పిల్లలకు ఆధార్‌కార్డు నమోదు చేయించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఆదేశాలు జారీ చేశాం. ఈనెల ఆఖరి వరకు ఆధార్ నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఇప్పటివరకు ఆధార్‌కార్డు చేయించుకోని బాలల తల్లిదండ్రులకు ఆధార్ కార్డు నమోదు చేయించాలి.

## పూర్వ విద్యార్థుల.. అపూర్వ సమ్మేళనం

- పూర్వ జ్ఞాపకాల సందడి 2002-2003 బ్యాచ్
- అపూర్వ కలయిక 21ఏళ్ల తరువాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



**బనగానపల్లె, జనవరి19, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందివర్గం హైస్కూల్ నందు 2002-2003 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. 21ఏళ్ల తరువాత మిత్రులు అంత ఒకచోట కూడి అపూర్వ జ్ఞాపకాలను పంచుకున్నారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు పక్కీర్‌రెడ్డి, ఎస్.వి.కృష్ణారెడ్డి, కుమార్‌బాబు, శ్రీనివాస ప్రసాద్, ఓబుళరెడ్డి, పద్మావతి, సావిత్రమ్మ మొత్తం 16మంది పూర్వపు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల విజయగాధలను ప్రశంసించారు. పూర్వపు ఉపాధ్యాయులు విద్యార్థులతో తమ మధుర జ్ఞాపకాలను పంచుకుంటూ తిరుగులేని పాఠశాల కాలాన్ని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థులు సుబ్రహ్మణ్యం, శివరామ్, నరసింహ, సుధీర, కల్పన, విమల, శిరీషా, సువర్ణ, సుమలత, ఫరూక్, రసూల్ అప్పటి స్మృతుల పయనంలో నడుచుకుంటూ తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసి కృజ్ఞతలు తెలిపారు. 85



మంది పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనానికి హాజరై వారి అనుభవాలను పంచుకోవడంతో ఈ సమ్మేళనం మరింత ఉత్సాహభరితంగా మారింది. విద్యార్థులంతా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. మిత్రబృందం ఉపాధ్యాయుల మార్గదర్శకత అందరిని ఆకట్టుకుంది. ఈ సమ్మేళనం పూర్వ విద్యార్థుల హృదయాల్లో నిలిచేపోయే మధుర జ్ఞాకంగా నిలిచిపోతుందన్న అభిప్రాయాన్ని అందరు వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు తోటి స్నేహితులను చూసి ఒకరినొకరుని అలింగనం చేసుకుని తరగతి గదిలో చేసిన అల్లర్లను జ్ఞాపకం చేసుకుని సంతోషంతో ఉప్పొంగిపోయారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన పూర్వ ఉపాధ్యాయులను సన్మానించి పాదాభివందనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.